17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 14 జూన్ 2024 పేజీలు 8

వర్షాల సమస్యలను ఎదుర్కునేందుకు

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : వర్షాకాలం ప్రారంభమైనందున డివిజన్ లోని ముంపు ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సత్వర చర్యలు చేపట్టాలని శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. అనుక్షణం అప్రమత్తం గా ఉంటూ ఎలాంటి సమస్యనైనా ఎదురుకునేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. శుక్రవారం ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చితల విజయం శాంతి శ్రీనివాస్ రెడ్డి, అధికారులు జి. హెచ్. ఎమ్. సి, ఈ. ఈ. శ్రీ కాంత్, డి. ఈ., కార్తిక్, ఏ. ఈ., రావాలి రాధిక, వరుణ్, రైల్వే ఏ. డి. ఈ., రవీంద్రలతో కలసి 133 డివిజన్ లోనికొత్తభస్తి, జనప్రియ వద్ద చిన్న వర్షాలు పడిన నీళ్లు నిలిచే ప్రాంతాలను రైల్వే అధికారులతో కలసి పరిశీలించారు. సత్వారమే నాలలో పేరుకుపోయిన పూడిక తీసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.కార్యక్రమంలో నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, మల్లేష్ గౌడ్, పవన్, శోభన్, వెంకటేష్, యాదవ్, నార్ల సురేష్, మహేష్, జావిద్, గిరి, హరిత తదితరులు పాల్గొన్నారు.

యు.పి.ఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షను

## సాఫీగా ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించాలి

–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





సిటీబ్యూరో,మేజర్న్యూస్ःఈనెల 16వ తేది ఆదివారం రోజున నిర్వహించే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను సాఫీగా,ప్రశాంతంగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోగల సరోజినీనాయుడు వనీత మహావిద్యాలయంలోని మందిరంలో యూపిఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణంలో సూపర్‌వైజర్లు, రూట్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ యు.పి.ఎస్.సి. సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను ఎంతో జాగ్రత్తగా,సాఫీగా,ప్రశాంతంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 16వ తేదిన ఆదివారం రోజున నిర్వహించనున్న యుపిఎస్‌సి పరీక్షకు హైదరాబాద్‌లో 99 పరీక్ష కేంద్రాల్లో 45,153 మంది అభ్యర్థులు సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష రాస్తున్నారని,నిబంధనలకు అనుగుణంగా పరీక్షను నిర్వహించాలని ఆయన ఆదేశించారు. జూన్,16న పేపర్–1 ఉదయం 9.30 గంటలనుంచి ఉదయం 11.30 గంటలవరకు,పేపర్–2 మధ్యాహ్నం 2.30 గంటలనుంచి సాయంత్రం 4.30 గంటలవరకు పరీక్ష ఉంటుందన్నారు. యూపిఎస్సీ నిబంధనలమేరకు పరీక్షకు 30 నిమిషాలకుముందే పరీక్ష కేంద్రం గేట్లు మూసివేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 30 నిమిషాలముందు అనగా మధ్యాహ్నం 2.00 గంటలలోపే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన కలెక్టరు సూచించారు. ఆ తర్వాత వచ్చిన వారికి పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదని, నిబంధనలమేరకు అభ్యర్థులు ఏలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి తీసుకెళ్ళడానికి అనుమతి లేదన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలలోకి వెళ్ళేటప్పుడు మహిళా అభ్యర్థులకు మహిళా పోలీసులు, పురుష అభ్యర్థులకు మగ పోలీసులు క్షుణ్ణంగా తనిఖీచేసి అనుమతించాలని పోలీసు శాఖను జిల్లా కలెక్టరు సూచించారు. గుర్తింపు కార్డులేని వారిని ఏవరినికూడా పరీక్ష కేంద్రంలోకి అనుమతించకూడదని, అనుమతిలేని వ్యక్తులు పరీక్ష కేంద్రాల్లో లేకుండా చూడాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి ఏట్టి పరిస్థితుల్లోకూడా ఏలక్ట్రానిక్ పరికరాలు,క్యాలిక్యులేటర్లు, సెల్‌ఫోన్,పెజర్స్,బ్లూ టూత్,పెన్ డ్రైవ్స్,స్మార్ వాచ్,ప్రోగ్రామ్ డివైస్,ఎలక్ట్రానిక్ గాడ్జెస్‌ఏలక్ట్రానిక్ వస్తువులకు పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంవద్ద జామర్‌ల ఏర్పాటు చేయాలన్నారు. పరిశుభ్రమైన టాయిలెట్స్, తాగునీరు ఉండేలా చూడాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఉండేలా ముందుగానే పరీక్ష కేంద్రం సూపర్‌వైజర్లు పరిశీలించి తగిన నివేదికను సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి,యు.పి.ఎస్.సి. పరీక్ష నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టరు పాటిల్ హేమంత్ కేశవ్,యు.పి.ఎస్.సి. డిప్యూటీ సెక్రెటరి శైలేష్ గౌతమ్,ఆశోక్ జోషి,ఆర్డీవోలు మహిపాల్,దశరథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎన్‌డిపి అధికారులతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి భేటీ



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎస్.ఎన్.డి.పీ.అధికారులచే తన నివాసంలో గురు వారం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడెక్కడ ఎస్.ఎన్. డి.పీ. పనులు జరుగుతున్నాయో వాటి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎస్.ఎన్.డి.పీ.ఫేస్ 2 లో పనుల్లో బాగంగా తీవ్రమైన సమస్యలు గుర్తించి దాదాపు 23 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. గతంలో దాదాపు 193 కోట్ల రూపాయలు మంజూరు చేయించి పనులు దాదాపు పూర్తి కావొచ్చింది.అందులో భాగంగానే అతి తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్న డి మార్ట్ నుంచి రెడ్డి కాలనీ మీదుగా,వెంకటరమణ కాలనీ నుంచి సాగర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు,వందనపూరి కాలనీ నుంచి కె.కె.గార్డెన్స్ వరకు పనులు చేయడం జరుగుతుందని అన్నారు.అలాగే వంగ శంకరమ్మ నుంచి పద్మ నగర్ కాలనీ గుండా శ్రీనివాస కాలనీ మీదుగా ఒక డ్రైన్ నిర్మించడం జరిగింది అని,అలాగే చంద్రగార్డెన్స్ నుంచి సింగిరెడ్డి శివారెడ్డి ఫంక్షన్ హాల్ నుంచి ఉదయ్ నగర్ కాలనీ గుండా మరొక డ్రైన్ నిర్మించడం జరిగింది అని,సింగిరెడ్డి శివారెడ్డి ఫంక్షన్ హాల్ వెనుక కొంత మేర పనులు మందగించిన నేపథ్యంలో మొన్న పడిన వర్షాలకు కాలనీ నందు వరదనీరు చేరడం జరిగింది అని,మిగిలిన డ్రైన్ పనులు వెంటనే పూర్తి చేస్తామని తెలిపారు.అట్టి డ్రైన్స్ పనుల విషయంలో స్థానిక నాయకులు అధికారులను వేధించడం జరుగుతుంది అని మా దృష్టికి రావడం జరిగింది అని తెలిపారు. రాబోయే వర్షకాలం దృష్ట్యా అట్టి పనులు చేయ కుండా అపి వర్షంనీరు ఇండ్లలోకి వస్తే స్థానిక శాస నసభ్యుల మీద నెట్టివేసే ధోరణి మార్చుకోవాలని సుధీర్ రెడ్డి గారు తెలిపారు.అలాగే వెంకటరమణ కాలనీ నుంచి వచ్చే వరదనీరు పక్క డివిజన్ అయిన హస్తినపురం సాగర్ ఎంక్లేవ్ వద్దకు వచ్చి వరదనీరు నిలవడం జరుగుతున్న దృష్ట్యా వెంకటరమణ కాలనీ నుంచి వచ్చే వరదనీరు సాగర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు,అలాగే క్రిస్టియన్ కాలనీ నుంచి వచ్చే వరదనీరు వెంకటరమణ కాలనీ గుండా సాగర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు కలపడం జరుగుతుంది అని తెలిపారు.ఇట్టి పనులు సకాలంలో పూర్తి అయితే నియోజకవర్గ పరిధిలోని వరదనీటి సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతాయి అని తెలిపారు.ఇట్టి పనుల్లో భాగంగా అధికారులను వేధింపులకు గురిచేస్తే వారిమీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అధికారులు కృష్ణయ్య,కార్తిక్,హేము నాయక్, కిరణ్,రఫీ మరియు హస్తినపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యంచారి, శ్రీనివాస్ నాయక్,రోహిత్ రెడ్డి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## మేడిబావిలో పరిమితులను మించి నిర్మాణాలు, చర్యలు తీసుకోని అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే. ఒకరిని మించి ఒకరు పోటీలాగా ప్రభుత్వ పరిమితులను మించి నిర్మిస్తున్నారు. మేడిబావిలో అధికారుల పేరు చెప్పి పరిమితులను మించి నిర్మాణం కొనసాగిస్తున్నారని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినా ఏ అధికారి కూడా చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికయినా ఉన్నతాధికారులు ఈ నిర్మాణం పై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బక్రీద్ పండుగ ఏర్పాట్లను పర్యవేక్షించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బక్రీద్ పండుగ రాకను పురస్కరించుకుని గురువారం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రధాన ఈద్గాలను వక్ఫ బోర్డు చైర్మన్,సి.ఈ.ఓ.,సిబ్బందితోకల్సి బక్రీద్ పండుగ ఏర్పాట్ల పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్వాన్ ఏమ్మెల్యే ప్రత్యేకంగా ఈద్గాలవద్ద పేరుకుపోయిన పిచ్చి మొక్కలు,గోడలకు తెల్ల రంగు,తాగునీటి సౌకర్యం,సి.సి.,బి.టి. రోడ్లు,గుంతల పూడ్చివేత,సెప్టిక్ ట్యాంక్‌ల,పరిసరాల పరిశుభ్రత వంటి పనులను శరవేగంగా చేపట్టి, బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బల్దియా,వక్ఫ బోర్డు, జలమండలి,ట్రాన్స్‌కో అధికారులు,సిబ్బంది,పార్టీ కార్పొరేటర్లు, నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్సిడి బియ్యంను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃప్రభుత్వ సబ్సిడీ బియ్యంను అక్రమంగా తరలిస్తున్న నిందితులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు 9మంది నిందితులను పట్టుకుని,వారివద్దనుంచి 46 క్వింటాళ్ళ సబ్సిడీ బియ్యం,నాలుగు క్వింటాళ్ళ గోదుమలు,ఓ తూకం మిషన్, ద్విచక్రవాహనం,ఆశోక్ లీలాండ్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి....మహ్మద్ నసీర్(28),విశాల్ యాదవ్ (22),మహ్మద్ షోయబ్ (20),మహ్మద్ జహంగీర్ (28),మహ్మద్ షాబాజ్ (28),సంగం లోవా (24),సయ్యద్ రహీం (25),సయ్యద్ నజీమ్ (24),మహ్మద్ మజ్హార్ (28)లుకల్సి ఓ ముఠాగా ఏర్పడి,మలక్‌పేట్ సర్కిల్-1,యాకుత్‌పురా సర్కిల్-2,అంబర్‌పేట్ సర్కిల్-5 పరిధి,ముషీరాబాద్ పి.ఎస్.పరిధినుంచి సబ్సిడీ బియ్యం,గోదుమలను తక్కువ ధరకు కొనుగోలుచేసి, వీటిని హుమాయున్‌నగర్,చిలకలగూడ,ముషీరాబాద్, మలక్‌పేట్,యాకుత్‌పురా పోలీస్ స్టేషన్ల పరిధిలో నిల్వ ఉంచిన స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి,46 క్వింటాళ్ళ సబ్సిడీ బియ్యం,నాలుగు క్వింటాళ్ళ గోదుమలను స్వాధీనం చేసుకుని,9మంది నిందితులను పట్టుకుని,అరెస్టు చేయడం జరిగిందని డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో అదనపు డి.సి.పి. అందె శ్రీనివాస్‌రావు, ఇన్‌స్పెక్టర్ బాలస్వామి, డి. వెంకట్‌రెడ్డి,ఏ. నాగార్జునతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల నిర్వహణ మెరుగుపర్చేందుకు ఎంఈఓకు వినతిపత్రం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: మాధాపూర్ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను మెరుగుపర్చేందుకు గురువారం మాధాపూర్ డివిజన్ ప్రెసిడెంట్, రంగారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ దేవావత్ సురేష్ నాయక్ శేరిలింగంపల్లి ఎంఈఓను కలిసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ మెరుగుపర్చేందుకు కృషి చేస్తానని, పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్య అందించే విధంగా ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేస్తానని, విద్యార్థులకు పాఠశాలలలో అన్ని రకాల సౌకర్యాలు అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి డి.నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ముజీబ్‌హుస్సేనీనికల్సి వినపతిపత్రం అందజేసిన టిఎన్‌జిఓ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఆయూష్ విభాగం ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃటి.ఎన్.జి.ఓ. ఆయూష్ విభాగం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరసింహ్మాచారి,కార్యదర్శి ఎస్. లక్ష్మణ్‌కుమార్ ప్రతినిధి బృందం గురువారం ప్రత్యేకంగా నాంపల్లి గృహకల్పలోని టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీని మర్యాద పూర్వకంగాకల్సి ఆయూష్ విభాగంలో తాము ఏదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వినతిపత్రం అందజేసి వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇచ్చిన ప్రమోషన్లను రివ్యూ చేయాలని,ఇతర సమస్యలను ఆయనకు క్లుప్తంగా వివరించారు. అందుకు ముజీబ్‌హుస్సేనీ స్పందిస్తూ, తనవంతు బాధ్యతగా గెజిటెడ్ అధికారులు ఏదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు రాష్ట్ర కార్యవర్గం దృష్టికి తీసుకువచ్చి, సమస్యలను పరిష్కిరంచేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన తగిన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్,ఓమర్‌ఖాన్,వైదిక్,ఖాలీద్, ఆయూష్ ప్రతినిధులు ఖాజా మెహియుద్దీన్, సంతోష్‌కుమార్, భాను,శ్రీనివాస్, విశాల్,వెంకటరమణ,సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సాలార్‌జంగ్ మ్యూజియం ఆడిటోరియంలో బక్రీద్ పండుగ కోఆర్డినేషన్ సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాబోవు బక్రీద్ పండుగను పురస్కరించుకుని గురువారం ఆఫ్జల్‌గంజ్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియంలోని ఆడిటోరియంలో నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కో-ఆర్డినేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి అధ్యత వహించారు. ఈ సమావేశంలో అదనపు పోలీస్ కమీషనర్ విక్రంసింగ్ మాన్,అదనపు సి.పి. హెడ్‌క్వార్టర్స్ ట్రైనింగ్ వి. సత్యనారాయణ,బల్దియా ఇన్‌ఛార్జీ కమీషనర్ అమ్రాపాలి, పలు పార్టీల ప్రతినిధులు,మౌల్వి,ఖురేషీ,ఉలేమాలు,నగర పోలీసు అధికారులు, జలమండలి,విద్యుత్,పశు సంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఎస్.ఎన్. మోటార్స్ బైక్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యేలు



కొంపల్లి మేజర్ న్యూస్ : జగద్గిరిగుట్ట - కూకట్ పల్లి ప్రధాన రహదారిలోని వెంకటేశ్వర నగర్ లో సృజన్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఎస్. ఎన్. మోటార్స్ బైక్ షోరూంను ఎమ్మెల్యేలు కేపీ. వివేకానంద, అరికెపూడి గాంధీలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతీయువకుల్లో సృజనాత్మకతకు కొదువలేదని, నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధి రంగాల వైపు దృష్టి సారించాలని సూచించారు. తమ ఎదుగుదలతో పాటు మరో పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి ఎదుగుదలకు తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ అంజన్ గౌడ్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్వాల్ హిల్స్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో షష్టమ బ్రహ్మోత్సవాలు





ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ ఆల్వాల్ హిల్స్ కాలనిలో 6 సంవత్సరాల క్రితం శ్రీ పద్మావతి గోదా సమేత ప్రసన్న వెంకటేశ్వర దేవాలయంలోమూర్తులను ప్రతిష్టించుకొని ఆల్వాల్, మననగర భక్తులకు కొంగుబంగారమై వెలుగొందుచున్నది. ఈ దేవాలయం లో నేటి సాయంత్రం నుండి జూన్ 19వరకు షష్టమా బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆల్వాల్ హిల్స్ బాలాజీ టెంపుల్ ట్రస్ట్ అధ్యక్షులు వాంఛ భూపాల్ రెడ్డి తెలిపారు. నేటి నుండి మన కాలనీ వాసులు, చుట్ట ప్రక్కల కాలనీల భక్తులు ప్రతి ఇంటి నుండి ఇట్టి కార్యక్రమాల్లో ఉదయం సాయంత్రం పాల్గొని ఆ దేవ దేవుని ఆశీస్సులు పొందాలని కోరుతున్నామన్నారు. రోజూ వారి కార్యక్రమాల వివరాలకు ఆహ్వానా పత్రికను కూడా అందుబాటులో ఉంచుతున్నామన్నారు.

## కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన ఐఎన్టీయూసీ నూతన కమిటీ సభ్యులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్, డి.పోచంపల్లి లోని ఆల్కాలిక్ మెటల్స్ కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ (ఐఎన్టీయూసీ) నూతన కమిటీ అధ్యక్షులుగా ఎం.రాము గౌడ్, కంపెనీ అడ్వైసర్ గా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి లను ఇటీవల ఎన్నుకున్నారు. గురువారం యూనియన్ అధ్యక్షుడు, కౌన్సిలర్ ఎం.రాము గౌడ్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు, కంపెనీ ఉద్యోగులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత, కంపెనీ అడ్వైసర్ కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మాజీ ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు. కంపెనీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ, ఉద్యోగుల సంక్షేమం కొరకు యూనియన్ పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కౌన్సిలర్ ఎం.రాము గౌడ్, ప్రధాన కార్యదర్శి శంకర్ కమిటీ సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెం.1 ను ఉల్లంఘిస్తూన్న.. గౌతమ్ మోడల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

**ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని రూపొందించి,అమలు చేయాలి : ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి డిమాండ్**




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: జీవో నెం.1 ను ఉల్లంగిస్తూ పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను,యూనిఫామ్, స్టేషనరీ ను పాఠశాలలో విక్రయిస్తున్న హిమాయత్ నగర్ లోని గౌతమ్ మోడల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ,అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్ )హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు. విద్యాశాఖ నిబంధనలను భేఖాతరు చేస్తున్న గౌతమ్ మోడల్ స్కూల్ ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. గౌతమ్ మోడల్ స్కూల్ వద్ద పాఠ్యపుస్తకాల విక్రయాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు.

ఏఐవైఎఫ్ చేస్తున్న ధర్నాతో, స్కూల్ పుస్తకాలు, యూనిఫామ్ లు విక్రయిస్తున్న గదిని హైదరాబాద్ జిల్లా డిప్యూటీ విద్యాశాకాధికారి విజయలక్ష్మి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ లు సంయుక్తంగా మాట్లాడుతూ,జీవో నెం.1 లో స్పష్టంగా విద్యాశాఖ అనేక నియమనిబంధనల ను పొందుపరిచిందని,ప్రధానంగా ఫీజులు, పాఠ్యపుస్తకాలు,స్కూల్ యూనిఫామ్,టై ,బెల్ట్ వంటి అంశాలను నిశితంగా పొందుపరిచారని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో కూడా ఆయా పాఠశాలలకు సంబంధించిన పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను, ఇతర వస్తువులను పాఠశాల ఆవరణలో విక్రయాలు నిర్వహించకూడ దని స్పష్టంగా అదేశాలున్నాయన్నారు. కానీ ఆ ఆదేశాలను భేఖాతరు చేస్తూ.. గౌతమ్ మోడల్ స్కూల్ నిర్లక్ష్యంగా గ్రౌండ్ ఫ్లోర్ తరగతి గదిలో పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నదని ఆరోపించారు. అదే విధంగా ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో వేలాది రూపాయలు ఫీజుల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూళ్లు చేస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా తక్షణమే అన్ని పాఠశాలల్లో తనిఖీలు చేపట్టాలని, నిబంధనలను ఉల్లంగిస్తున్న విద్యా సంస్థల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్, విజయ్ లు పాల్గొన్నారు.










# తోట నటనాలయం సప్తమ వార్షికోత్సవం..

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ఃతోట నటనాలయం సప్తమ వార్షికోత్సవం ఈనెల 16న ఆదివారం సా.6గం.లకు భారత వికాస పరిషత్ ట్రస్ట్(కూకట్‌పల్లి)లో నిర్వహిస్తున్నారు.శ్రీకృష్ణరాయబారం శయన దృశ్యం, స్వామి అయ్యప్ప పద్యనాటకం ప్రదర్శించనున్నారు. తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షులు ఆకుల సదానందం ,కొట్టే వెంకటాచార్యులు, పొత్తూరి వెంకట సుబ్బారావు, జొన్నలగడ్డ జగన్మోహనరావు, పిల్లుట్ల లక్ష్మీకాంత శర్మ, దేవనాథసూరి, మేడవరం మనోహరశర్మ ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారు. కుందుర్తి వెంకట కృష్ణ కు సన్మానం చేయనున్నారు. తోటశ్యాం ప్రసాద్, పట్టెల మురళీధర్, కొడిదల శివ శంకరనాయుడు, తోట సత్యనారాయణ ఈమేరకు ఈ వివరాలను తెలిపారు. నాటకాన్ని బ్రతికించుకోవాలని, తెలుగు ను కాపాడుకోవాలనే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేస్తుందని వారు తెలిపారు.

## భారతదేశ అత్యంత ఇంధన-సమర్ధవంతమైన వాణిజ్య వాహన టైర్ మిచెలిన్ ఎక్స్ మల్టీ ఎనర్జీ జెడ్‌ను ఆవిష్కరించిన మిచెలిన్



హైదరాబాద్, మేజర్ న్యూస్ బీ ప్రపంచంలోని టైర్ టెక్నాలజీ లీడర్ అయిన మిచెలిన్ తన అత్యంత ఇంధన-సమర్థవంతమైన ట్రక్ మరియు బస్ టైర్ మిచెలిన్ ఎక్స్ మల్టీ ఎనర్జీ జెడ్ం ని భారత మార్కెట్ కోసం విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. మేడ్-ఇన్-ఇండియా టైర్ యొక్క ఈ తాజా శ్రేణి భారతీయ రహదారి మరియు లోడ్ పరిస్థితుల కోసం ప్రత్యేకంగా రూపొందిం చబడింది. భారతీయ ఫ్లీట్ యజమానుల నుంచి ఇంధన-సమర్థవంతమైన టైర్లకు పెరుగుతున్న డిమాండ్ ను కూడా సంస్థ ఈ సందర్భంగా పరిగణనలోకి తీసుకుంది. ఇది ప్రశంసలు పొందిన మిచెలిన్ ఎక్స్ మల్టీ ఎనర్జీ జెడ్ అప్‌గ్రేడ్ వెర్షన్.సిఓ2 ఉద్గారాలను 8 టన్నుల వరకు తగ్గించడంలో సహాయం చేయడానికి రూపొందిం చబడింది, ఇది అద్భుతమైన ఇంధన సామర్థ్యాన్ని అందించడం ద్వారా వారి మొత్తం ఖర్చులను తగ్గించడానికి దోహద పడుతుంది" అని అన్నారు.



కేంద్ర మంత్రులుగా ఢిల్లీ లో గురువారం బాధ్యతలు చేపట్టిన జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ని ఢిల్లీ లో కలిసి శుభాకాంక్షులు తెలిపిన బీజేపీ సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణ తదితరులు. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఢిల్లీ లో గురువారం బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ ని ఢిల్లీ లో కలిసి శుభాకాంక్షులు తెలిపిన బీజేపీ జిల్లా అధికారప్రతినిధి కొలన్ సత్య నారాయణ, ఇతర బీకేపీ నాయకులు తదితరులు మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్

# చెరువుల నిర్మాణంపై ఆసక్తి

**- సహజ సౌందర్యానికి కేరాఫ్ అడ్రస్ - ఈ నయా ట్రెండ్‌కు ఆదరణ - ఆక్వా స్టూడియోఎక్స్ వ్యవస్థాపకుడు, చెరువుల రూపకర్త సయ్యద్ ఫహాద్**



హైదరాబాద్,మేజర్ న్యూస్ : ఉన్నత స్థాయి నివాసాలలో అందంగా చెరువులను నిర్మించే నయా ట్రెండ్‌కు ప్రాధాన్యత పెరుగుతోందని ఆక్వా స్టూడియోఎక్స్ వ్యవస్థాపకుడు, చెరువుల రూపకర్త సయ్యద్ ఫహాద్ తెలిపారు. విల్లాలలో ఈ చెరువులు పరిసరాలకు ప్రశాంతతను చేకూరుస్తున్నాయని తెలిపారు. చెరువులు సౌందర్యం, వినోదం, పర్యావరణంతో పాటు ఆస్తి విలువను పెంచుతుందన్నారు. చెరువులు అందమైన పరిసరాలు, ప్రశాంతత, సామరస్య భావాన్ని తెస్తుందన్నారు. వాటర్ ఫాల్స్ శబ్దం, చెరువు ఇది ఓదార్పు వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు. ఒత్తిడి నుంచి ఉపశమనం కోసం ఇది సరైన ప్రదేశం అవుతుందన్నారు. నీరు పక్షులు, సీతాకోక చిలుకలు, ఇతర జంతుజాలాన్ని ఆకర్షిస్తుందన్నారు. ఇది ప్రకృతికి దగ్గరగా ఉండే వాతావరణాన్ని ఏర్పరుస్తుందన్నారు. ఫొటోగ్రఫీకి అవకాశం ఇస్తుందన్నారు. చెరువులు వేడి వాతావరణంలో గాలిని చల్లబరచడం, తేమను జోడించడం ద్వారా వాతావరణాన్ని నియంత్రించడంలో సహాయపడతాయని తెలిపారు.

ఆదర్శవంతంగా చెరువు పరిమాణం వంద చదరపు అడుగుల మధ్య ఉంటుందన్నారు. విశాలమైన చెరువు కోసం వెయ్యి నుంచి రెండు వేల ఐదు వందల చదరపు అడుగులు అవసరమన్నారు. చెరువును నిర్మించడానికి అయ్యే ఖర్చు పరిమాణం, డిజైన్, ఉపయోగించిన పదార్థాల ఆధారంగా మారుతుందన్నారు. చిన్న చెరువులకు రూ. 3 లక్షల వరకు, పెద్ద, మరింత విస్తృతమైన డిజైన్‌లకు రూ. 25 లక్షల వరకు ఖర్చవుతుందన్నారు. చెరువు పరిమాణం, చేపల సంఖ్య, ఇతర సామాగ్రి ఆధారంగా అదనపు నెలవారీ నిర్వహణ ఖర్చు కొన్ని వేల రూపాయలు ఉంటుందన్నారు.

పెరట్లో చెరువు కావాలనుకునే వారి కోసం.. ఇంటిగ్రేటెడ్ జలపాతంతో కూడిన గార్డెన్, రంగురంగుల చేపల పెంపకం కోసం ప్రత్యేకంగా రూపొందించబడిందన్నారు. కోయి చేప, జలపాతం రెండూ గార్డెన్ వాతావరణాన్ని మెరుగుపరుస్తాయన్నారు. చెరువులో సమతుల్య పర్యావరణ వ్యవస్థకు మద్దతుగా నిలుస్తుందన్నారు. రాళ్ళు, రాతి మార్గాలు, జల మొక్కలు, చెట్లు, పొదలు, పువ్వులు, నీటి అడుగున లైటింగ్, వడపోత వ్యవస్థలు, చెరువులో అమర్చిన ఎయిరేటర్లు సహజ సౌందర్యాన్ని అందిస్తాయని తెలిపారు. చెరువులను నిర్మించడం, నిర్వహించడంలో మొక్కలను జాగ్రత్తగా ఎంపిక చేయడం, కచ్చితమైన ప్రణాళిక, అమలుపై ఆధారపడి ఉంటుందన్నారు. బ్యాక్టీరియా, సహజ క్లారిఫైయర్‌లను ఉపయోగించడం కూడా నీటి స్పష్టతను నిర్వహించడానికి సహాయపడుతుందని తెలిపారు.

వ్యూహాత్మకంగా ఉంచిన రాళ్ళు, పచ్చదనం చెరువు సహజ రూపాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు. చేపలకు దాగి ఉండే ప్రదేశాలను అందిస్తాయన్నారు. ఇవి నీటి ఉష్ణోగ్రతను నిర్వహించడంలోనూ చెరువు చుట్టూ కోతను తగ్గించడంలోనూ సహాయపడతాయని పేర్కొన్నారు. చెరువును నిర్వహణలో శిథిలాలను తొలగించడం, మొక్కలను కత్తిరించడం, నీటి నాణ్యత, వడపోతపై నెలవారీ తనిఖీలు, వారపు పనులు చాలా అవసరమన్నారు. కుటుంబ సెలవులకు వెళ్లినప్పుడు ఇంట్లో చెరువు గురించి ఆందోళన అవసరం లేదన్నారు. మొత్తం కుటుంబం దూరంగా





ఉన్నప్పటికీ.. కచ్చితమైన ప్రణాళిక, ఆహారం, వడపోత కోసం టైమర్‌ల వంటి ఆటోమేటెడ్ సిస్టమ్‌లను అమలు చేయడం ద్వారా చెరువును నిర్వహించవచ్చని తెలిపారు.

ఒక దశాబ్దానికి పైగా అనుభవంతో వందలాది ప్రాజెక్టులు చేస్తూ.. ఇటీవల మై హోమ్ అంకురాలో వాటర్ ఫాల్స్ కోయి చెరువును అద్భుతంగా రూపొందించామని తెలిపారు. ఉత్కంఠభరితమైన వాటర్ బాడీ కచ్చితమైన హార్డ్ స్కేపింగ్, గార్డెన్ రూపొందించడానికి అపారమైన నైపుణ్యం, కృషి ప్రతిబింబిస్తుందన్నారు. ఆక్వా స్టూడియోఎక్స్ క్రిస్టల్ క్లియర్ నేచురల్ కోయి చెరువులను రూపొందించడంలో ప్రత్యేకత కలిగి ఉన్నామన్నారు. నివాసితులు, సందర్శకులు మై హోమ్ వద్ద విల్లాను అలంకరించే నిర్మలమైన అందాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారని తెలిపారు.

# సమస్యల సాధనకై ఉద్యమం

## తెలంగాణ పెన్షనర్ల జెఎసి జనరల్ బాడీ సమావేశం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జెఎసి జనరల్ బాడీ సమావేశం గురువారం ఉదయం అబిడ్స్‌లోని జయా ఇంటర్నేషనల్ హోటల్‌లో ఛైర్మన్ కె.లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముందుగా జెఎసి సావనీర్-24ను ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ కె. రామచంద్రమూర్తి ఆవిష్కరించి పెన్షనర్లను ఉద్దేశించి సందేశం ఇచ్చారు. రెండవ సెషన్‌లో పెన్షనర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలపై జెఎసి ప్రతినిధులు చర్చించారు. నూతన ప్రభుత్వం ఎన్నో హామీలనిచ్చి పెన్షనర్లకు, ఉద్యోగులకు అనేక ఆశలు జూపి ఇంతవరకు ఒక్క సమస్య కూడా నెరవేర్చకపోవడం పట్ల జెఎసి ప్రతినిధులందరు నిరాశ ఆవేదనను వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి హామీనిచ్చి కూడా దాటవేస్తున్నారని అన్నారు. ఉద్యోగులకు, పెన్షనర్లకు రావలసిన నాలుగు డిఆర్‌లు, హెల్త్ కార్డులను కార్పొరేట్ ఆసుపత్రులలో అమలుపరచడం వెంటనే జరగాలని, ఇతర పెండింగ్ సమస్యలన్నీ వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో జూలై 2024 రెండవ వారంలో "చలో హైదరాబాద్" ఉద్యమ కార్యాచరణను చేపట్టాలని తీర్మానించారు. ఈ విషయమై అన్ని సమస్యలతో కూడిన నోటీసులు ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శిలకు సమర్పించుటకు తీర్మానించారు. ఈ విషయాన్ని గ్రహించ ప్రభుత్వం తక్షణమే సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తీర్మానించారు.

# ఎ.పి పెన్షనర్స్ పార్టీ అధ్యక్షుడు సుబ్బరాయన్‌ను సత్కరించిన గద్దె విజయ్‌నేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహాకూటమికి ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ అధ్యక్షులు పోలంకి సుబ్బరాయన్ మద్దతు ప్రకటించి ఎ.పిలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చ ంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహాకూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ పార్టీ అధ్యక్షులు పోలంకి సుబ్బరాయన్ ను గురువారం ఎల్బీనగర్‌లో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విజయ్‌నేత మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలనే సంకల్పంతో నిరంతరం బడుగుల సంక్షేమం కోసం పరితపించే తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం మద్దతు ప్రకటించిన పెన్షనర్స్ పార్టీ అధ్యక్షులు సుబ్బరాయన్ అభినందనీయులన్నారు. ప్రజా సంక్షేమం కోసం పరితపించే చంద్రబాబు నాయకత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కావాలని పెన్షనర్స్ పార్టీ మద్దతు తెలుపుడం సంతోషదాయకమన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయంజరుగుతుందని ఆ దిశగా ఎ. పి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత ఆకాంక్షించారు. నిరంతరం ప్రజా సంక్షేమాన్ని కోరే చంద్రబాబు నాయకత్వానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెన్షనర్స్ పార్టీ మద్దతు ప్రకటించడం అభివృద్ధికి పట్టం కట్టడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ శ్రీను, సుబ్బారావు, వెంకటేష్, నవీన్, అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీకి కృతజ్ఞతలు తెలిపిన ఆస్బెస్టాస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కూకట్పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీకి ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించిన శుభసందర్భంగా ఆస్బె స్టాస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ 41 సి ఆర్టీసీ బస్ సౌకర్యం ఆస్బె స్టాస్ కాలనీ నుండి అఫ్జల్ గంజ్ వరకు రవాణా సౌకర్యం కలదని, కాలనీ వాసులు, చుట్టుపక్కల కాలనీ వాసులు ప్రజలందరూ ఈ బస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బస్ సౌకర్యం వలన ఎన్నో ఏండ్ల సమస్య తీరిందని, ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపడిందన్నారు. ప్రజలకు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు, ఉద్యోగులకు, వ్యాపారస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. తక్కువ ఖర్చుతో సురక్షిత సుఖవంతమైన ప్రయాణానికి తోడ్పడుతుందని తెలియజేశారు. అనంతరం కాలనీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక చొరవతో తమ ప్రాంతానికి బస్ సౌకర్యం కలిపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్బె స్టాస్ కాలనీ ప్రెసిడెట్ నరేష్, వైస్ ప్రెసిడెంట్ నర్సింలు, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ హుస్సేన్, జాయింట్ సెక్రటరీ ఎంఏ రఫీక్, ట్రెజరర్ పుష్ప, అబుల్ పాల్గొన్నారు.

# శ్రీవేంకటేశ్వరునిపై కవిత్వం కురిపించిన 'బండారుపల్లి'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బండారుపల్లి రామచంద్రరావు ఆధ్యాత్మిక గేయాలను రచిస్తున్నారు. ముఖ్యంగా కలయుగ ఇలవేల్పు శ్రీవేంక టేశ్వర స్వామిపై వరుసగా 108 గేయాలతో పుస్తకాలను వెలువరిస్తున్నారు. సప్తగిరీశునికి సప్త సంకలనాలతో సాహితీ అంజలి(శరణమంజరి) తెల్పాలని ఈ కవి ఆకాంక్ష.

బండారుపల్లి రామచంద్రరావు 1-7-1942న జన్మించారు. ఎం.ఎ,బీఈడీ విద్యార్హత.విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు. రచనా వ్యాసాంగం, ఆధ్యాత్మిక సేవలు ప్రవృత్తిగా ఉంది. 1.శ్రీఅలివేలుమంగ అమ్మవారి అష్టోత్తర శతనామావళి,2. శ్రీపద్మావతి అమ్మవారు తిరుచానూరు, 3.శ్రీఅలవేలుమంగా పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామివారి అష్టోత్తర శతనామములు. 4.శ్రీఅలవేలుమంగ పద్మావతి సహిత శ్రీవేంకటేశ్వరస్వామి వారి వ్రతకల్పము-సంకలనములుగా వచ్చాయి.

1.శ్రీవేంకటేశ్వర శరణుమంజరి గేయకావ్యము (2012),,2శ్రీశ్రీనివాస శరణుమంజరి గేయకావ్యము(2016),3 శ్రీతిరుమలేశ శరణుమంజరి గేయకావ్యము (2018), 4.శ్రీకళ్యాణ వేంకటేశ్వర శర ణుమంజరి గేయకావ్యము 2021-పుస్తకాలను వారు రచించారు.5.ఆధ్యాత్మిక వ్యాసాలు, గేయాలను వివిధ ఆధ్యాత్మిక పత్రికల్లో రచించారు.6. వివిధ దేవదేవతలు అవతారపురుషులకు సంబంధించిరన గేయాలు రచించారు. 7.విశారద, భూషణ్ పరీక్షలకు ఉపయోగపడే హిందీప్రచారసభ తెలుగు పాఠ్యగ్రంథాలు -మధురమంజరి1, 'మధురమంజరి2'కు సహ సంపాదకత్వం వహించారు. హిందీప్రచారసభ వజ్రోత్సవాల్లో సత్కారం పొందరు బండారుపల్లి రామచంద్రరావు(1996). ఉపాధ్యాయ దినోత్సవంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌లో ఆత్మీయసత్కారం(2000)ధర్మపంత్ విద్యాసంస్థల నుండి గౌరవ సత్కారం 2011/13/16లో సత్కారం.భాగ్యనగర సరస్వతి సేవాసంఘం2014లో సత్కారం పొందారు. శ్రీసిరి కల్చరల్ ఫౌండేషన్ ఉగాదిపురస్కారం2015.గూడూరి నమశ్శివాయ స్మారక పురస్కారం2015, పీర్జాదిగూడ శంకర్‌నగర్ ఉమామహేశ్వర పంచాయతన శివక్షేత్ర ఆత్మీయసన్మానం2019, అఖిల బ్రాహ్మణ వికాస సమితి బోడుప్పల్ ఆత్మీయ సత్కారం2021...ఇవి బండారుపల్లి సత్కారాలు.

# పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి



హైదరాబాద్, మేజర్ న్యూస్:పాఠశాలకు విద్యార్థులు రావడానికి చాలా ఇబ్బందికరంగా ఉండటం తో విద్యార్థులు ప్రజాప్రతినిధులకు, అధికారులకు మొరపెట్టుకున్నారు. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ కోదండరాం తో పాటు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి, ఇంజనీరింగ్ చీఫ్ గణపతి, నిమ్స్ డైరెక్టర్ తో పాటు పూర్వ విద్యార్థులు పాఠశాలను సందర్శించడం జరిగింది. నిమ్స్ హాస్పటల్ నుండి విద్యార్థులు రావడానికి భయపడుతున్నారని, దారి సరిగ్గా లేకపోవడం వల్ల విద్యార్థుల సంఖ్య తగ్గిపోయిందని ఎర్రమంజిల్ లో గల మహిళా మండలి వద్ద నుండి ప్రస్తుత స్కూల్ కు 100 ఫీట్ల రోడ్డు ఇవ్వాలని కోరడం జరిగింది. మోర్ ఎదురుగా నూతన పాఠశాలకు స్థలాన్ని కేటాయించడం జరిగిందని మూడు నెలల్లో ఆ స్కూల్ భవనాన్ని నిర్మించి విద్యార్థులను నూతన భవనంలోకి షిఫ్ట్ చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

# సీసీఎల్ 'కవిత' కు అరుదైన గౌరవం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీ ఉద్యోగి టి.కవిత(మన్నెగూడ, ఇబ్రహీంపట్నం)కు అరుదైన గౌరవం లభించింది. టి.కవిత కు ఈనెల 30 న రవీంద్రభారతిలో శ్రీవట్టికోట ఆళ్వారు స్వామి స్మారక పురస్కారాన్ని అందుకోనున్నారు. కామన్ డయాస్ ఈ పురస్కారాన్ని అందిస్తుంది. 2012 జనవరిలో సిటీసెంట్రల్ లైబ్రరీలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా కవిత ఉద్యోగబాధ్యతలు తీసుకుంది. గ్రేడ్3లైబ్రేరియన్‌గా సేవలు అందిస్తున్నారు. బీకాం బీఈడీతో ఆగకుండా ఎంఎతో పాటు ఎంఎల్ ఐసీ పూర్తిచేసారు. తనకు ఈ పురస్కారం ప్రకటించడం పట్ల కవిత ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు.

# కేంద్రమంత్రిని కలిసిన పుట్టా



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మని సామాజిక కార్యకర్త పుట్టా రామకృష్ణ తన సోదరుడు విశాఖపట్నం జిల్లా బీజేపీ ఇంచార్జి పుట్టా గంగయ్య తో కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. పార్టీ ఏర్పడిన నాటినుంచి కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రామకృష్ణ సోదరుడు పుట్టా గంగయ్య కలిసి పనిచేయడం తో ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు.

## టీపీసిసి లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా కె.భానుచందర్



ఖైరతాబాద్, మేజర్ న్యూస్ : టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా భానుచందర్ నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులను జారీ చేశారు. కే.భానుచందర్ గత సంవత్సరాలుగా న్యాయవాదిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటామన్నారు. ప్రజల్లో న్యాయవ్యవస్థపై అవగాహన పెంచేందుకు కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన చైర్మన్ అశోక్ గౌడ్, రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, లీగల్ సెల్ నాయకత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# వైభవంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



అల్లాపూర్, మేజర్ న్యూస్ : శ్రీ వివేకానంద నగర్ కాలనీలోని భూనీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 12వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం సుప్రభాతంకార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా సేవా కాలం నిత్యారాదన యాగశాల ప్రవేశం అగ్ని ప్రతిష్ట శాంతి పాఠం వేద విన్నపాలు ద్వార తోరణ ద్వాజ కుంభ మూర్తి కుంభారాధనతో పాటు పూర్ణాహుతి తీర్థప్రసాదులతో మధ్యాహ్నం కార్యక్రమం ముగిసింది. ఈనెల 17వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. భక్తులందరూ పెద్ద ఎత్తున హాజరువై శ్రీ భూనీల వెంకటేశ్వరస్వామి కృపాకటాక్షానికి పాత్రులు కావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉగ్ర దాడిని ఖండిస్తూ నిరసన



అల్లాపూర్, మేజర్ న్యూస్ : శ్రీ వివేకానంద నగర్లోని వివేకానంద విగ్రహం వద్ద హిందూవాహిని కూకట్పల్లి బాగ్ కన్వీనర్ సి హెచ్ శ్రీనివాసరెడ్డి మరియు కోకోన్వీనర్ వంశీకృష్ణ ఆధ్వర్యములో అమర్నాథ యాత్రికుల మీద పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థ లాస్కరీ ఈ టైభ చేసిన ఉగ్ర దాడీని కండిస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి బీజేపీ భవానీనగర్ (అల్లాపూర్ )సీనియర్ లీడర్ సి హెచ్ .వెంకట్రాంరెడ్డి, సుదర్శన్, గంగపుత్ర రాజు,వేణు, విజయకుమార్, అంకిత్,సాయిచంద్, రాజకుమార్,అభిషేక్, నార్లపురం శ్రీనివాస్,చింటూ ఇంకా చాలామంది ఈ కార్యక్రమంలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రత సాధ్యం : కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చెత్తను రోడ్లమీద వేయకుండా జిహెచ్ఎంసి ఆటోలకు అందజేయాలని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని లింగోజిగూడ ఓల్డ్ విలేజ్ లో రోడ్డు ప్రక్కన చెత్తను తొలగించి అక్కడ బీటీ వేయించారు . ఇకపై ప్రతి ఒక్కరు తడి పొడి చెత్తను వేరుగా చేసి జిహెచ్ఎంసి ఆటోలకి ఇవ్వాలని ఆయన కోరారు. కాలనీలో చెత్త వేయడం వల్ల దుర్గంధం వాసనతో పాటు దోమల బెడద ఎక్కువై రోగాల బారిన పడతారని ప్రజలు తనకు తాను కొనితెచ్చుకోకుండా రోడ్లపై చెత్త వేయకుండా జిహెచ్ఎంసి ఆటోలకు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజల భాగస్వామ్యం తోని పరిశుభ్రత సాధ్యం అవుతుందన్నారు. ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ తో పాటు ఎల్బీనగర్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : మిద్దెల జితేందర్

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సయ్యద్ ఇస్మాయిల్

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ సమక్షంలో మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ కు చెందిన కార్మిక నాయకుడు సయ్యద్ ఇస్మాయిల్ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేటలోని సేవాదళ్ రాష్ట్ర కార్యాలయంలో మిద్దెల జితేందర్ సయ్యద్ ఇస్మాయిల్ కు కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులను చేయాలని సూచించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ, సేవాదళ్ ను బలోపేతం చేసేందుకు పాటుపడాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి: సయ్యద్ ఇస్మాయిల్ కాంగ్రెస్ పార్టీ, సేవాదళ్ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పార్టీలో చేరిన సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయకత్వంలో సేవాదళ్ అభివృద్ధికి




పాటుపడతానని తెలిపారు. తనను పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ కు సయ్యద్ ఇస్మాయిల్ కృతజ్ఞతలు తెలిపారు.

# అవిశ్రాంత రైతు ఉద్యమ నాయకులు అతుల్ కుమార్ అంజాన్ : అఖిల భారత కిసాన్ సభ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర లభించే విధంగా మద్దతు ధరకు చట్టబద్ధతతో పాటు, రుణ విమోచన చట్టాలను సాధించుకున్నప్పుడే అవిశ్రాంత రైతు ఉద్యమ నాయకులు, ఎఐకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత అతుల్ కుమార్ అంజాన్ కు మనమిచ్చే ఘన నివాళి అవుతుందని రైతులు సంఘాల నాయకులు, వ్యవసాయ రంగ శాస్త్రవేత్తలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ బషీర్ దేశోద్ధరక భవన్ బుధవారం సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు, అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత అతుల్ కుమార్ అంజాన్ సంస్మరణ సభ నిర్వహించారు. ఎఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంత్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సభకు ప్రధాన వక్తగా ఎఐకెఎస్ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య, ఎఐకెఎస్ జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి, వ్యవసాయ రంగ శాస్త్రవేత్తలు సోమ మర్ల, దొంతి నర్సింహ్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మతో పాటు ఆఫీస్ బేరర్లు, వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు పలువురు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానవక్త రావుల వెంకయ్య మాట్లాడుతూ... రైతు ఉద్యమ నాయకులు అతుల్ కుమార్ అంజాన్ మరణం భారత రైతాంగంతో పాటు ఎఐకెఎస్ తీరని లోటు అన్నారు. ఔరంగబాద్ జరిగిన ఎఐకెఎస్ జాతీయ సభల సందర్భంగా అప్పటి అధ్యక్షులు చంద్రప్పను, ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజాన్ భారతదేశంలోఅఖిల భారత కిసాన్ సభ( ఎఐకెఎస్)కు దేశ వ్యాప్తంగా కోటి మంది రైతుల సభ్యత్వంతో లక్ష గ్రామాల్లో శాఖల ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారన్నారు. మహా నాయకులు చేసిన ఈ ఆలోచనను ఎఐకెఎస్ సభ్యులుగా అందరం కలిసి కట్టుగా కృషి చేసి సాధించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ... రైతుల సమస్యలను తేట తెల్లంగా పరిష్కరించడంతో, ఆందుకు కావాల్సిన కార్యచరణను రూపొందించడంలో అతుల్ కుమార్ అంజాన్ మించిన నాయకుడు లేడని కొనియాడారు. దొంతి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ... స్వామి నాథన్ కమిషన్ సభ్యుల్లో ఒక్కరైన అతుల్ కుమార్ అంజాన్ ఆ కమిటీ నివేదిక తయారీలో పోషించిన భూమిక కారణంగా రైతులకు ఎంతో మేలు చేసే అంశాలు పొందుపర్చబడ్డాయన్నారు. ఒక ఎకరా వరి సాగు చేయాలంటే 2018లో రూ.34వేలుగా ఉన్న ఖర్చు 2021 నాటికి రూ.44 వేలకు చేరందని, అందుకు అనుగుణంగా మద్దతు ధర ఇవ్వకుండా పాలకులు సమ్మాన్ నిధ్, రైతు బందు, రైతు భరోసాల పేరుతో రైతులను మభ్యపెడుతూ వారి అప్పుల పాలు చేస్తున్నరన్నారు. సోమమర్ల మాట్లాడుతూ... పెరిగిన ధరల సూచికలకు అనుగుణంగా రైతులకు ఎప్పటికప్పుడు గిట్టుబాటు ధర లభించినప్పుడే వారి జీవితాలు బాగుపడుతాయని, వీటిని సాధించేందుకు ఎఐకెఎస్ నాయకులు అతుల్ కుమార్ అంజాన్ తన జీవితాంతం అవిశ్రాంతంగా ఉద్యమించారన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ మాట్లాడతూ.. అతుల్ కుమార్ అంజాన్ విద్యార్థి , రైతు ఉద్యమ నేతగా, తన జీవితాంతం అనేక పోరాటాల్లో కీలక భూమిక నిర్వహించిన మహా నాయకుడు అని కొనియాడారు. ఈ సభలో తెలంగాణ రాష్ట్ర కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్య నారాయణ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు కొల్లూరి రాజయ్య, ప్రభులింగం, దొండపాటి రమేష్, కార్యదర్శులు గోవింద్, దేవిదాస్, వార్ల వెంకటయ్య, రామకృష్ణ రెడ్డి

# విద్యార్థులకు పుస్తకాలు అందించిన కార్పొరేటర్ ధర్పల్లి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ బీ ఎల్బి నగర్లో జరిగిన ప్రొఫెసర్ జై శంకర్ బడి బాట ప్రారంభ కార్యక్రమంలో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉందనీ లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి వెంటనే పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం పునః ప్రారంభం రోజు పిల్లలకు పుస్తకాలు, డ్రెస్సులు పంచడం నా మనసుకు సంతోషాన్ని కలిగించిందన్నారు.గత కొన్నేళ్లుగా పాఠశాలలు పునఃప్రారంభమైన తొలిరోజే డ్రెస్సులు, పుస్తకాలు రావడం ఇదే తొలిసారి. ఇంత చొరవ తీసుకున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి, కేబినెట్ మంత్రులకు, తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.



# విద్యార్థుల ఎదుగుదలలో ఓక్రిడ్జ్ సాయం

- విద్యా పరంగా, వ్యక్తిగతంగా కూడా.. - ఓక్రిడ్జ్ ప్రిన్సిపాల్ బల్జీత్ ఒబెరాయ్ - ఓక్రిడ్జ్ బాచుపల్లి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం
- 15 ఏళ్ల గ్లోబల్ లెర్నింగ్, రెసిలెన్స్ వేడుకలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : విద్యార్థులు విద్యా పరంగా, వ్యక్తిగతంగా ఎదగడానికి ఓక్రిడ్జ్ సహాయపడుతుందని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి ప్రిన్సిపాల్ బల్జీత్ ఒబెరాయ్ తెలిపారు. ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి 2024 - 2025 విద్యా సంవత్సరాన్ని ఈ రోజు ప్రారంభించింది. ఈ సందర్భంగా విద్యలో 15 సంవత్సరాలను పురస్కరించుకుని విద్యార్థులకు స్వాగతం పలికింది. ఈ మైలురాయిని 'ఇయర్ ఆఫ్ రెసిలెన్స్' థీమ్తో నిర్వహించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు కొత్త విద్యా ప్రయాణాన్ని ప్రారంభించడానికి ఓక్రిడ్జ్ ఎంతో ఉత్సాహంతో ఉందన్నారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ అభ్యాస వాతావరణాన్ని సృష్టించేందుకు నిబద్ధతతో ఉందన్నారు.

విద్యార్థులు అభివృద్ధి చెందడానికి తగిన వాతావరణాన్ని సృష్టించడానికి అంకితభావంతో ఉన్నామన్నారు. కమ్యూనిటీ భావాన్ని పెంపొందించడం కొనసాగిస్తామన్నారు. ఇది విద్యార్థులను దృఢమైన వ్యక్తులుగా మారుస్తుందన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాలకు చెందిన కుటుంబాలు విద్య కోసం ఓక్రిడ్జ్ను ఎంచుకుంటున్నాయని తెలిపారు. మలేషియా నుంచి ఇండియాకు షిఫ్ట్ అయిన పేరెంట్ హాఫీజ్ తన ఇద్దరు కుమార్తెలు హన్నా, హైరా ఓక్రిడ్జ్ లో కొత్త స్నేహితుల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. విభిన్న సంస్కృతులకు వేదిక అన్నారు.ఈ సందర్భంగా గ్రేడ్ 1 విద్యార్థిని తల్లితండ్రులైన నివేదిత మాట్లాడుతూ నా బిడ్డ పాఠశాలకు తిరిగి వచ్చినప్పుడు ఆమెలోని ఉత్సాహాన్ని చూడటం ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయుల అంకితభావం, సహాయక వాతావరణం ఎనలేనిదన్నారు.

# అందుబాటులో అత్యాధునిక సంతానోత్పత్తి చికిత్స

- తిరుపతి, రాజమండ్రిలో రెండు ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్లు
- లోగో విడుదల చేసిన ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతి, రాజమండ్రిలో రెండు ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్లు ఏర్పాటు కానున్నాయి. ఇందుకు 'సంబంధించిన లోగోలను గురువారం 'సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు. ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "తిరుపతి,రాజమండ్రి లో మా మద్దతును కోరుతున్న ప్రతి జంటకు వ్యక్తిగతీకరించిన, సమర్థవంతమైన చికిత్స ప్రణాళికలను అందించడానికి తమకు ఎంతో సంతోషంగా ఉందని బృందం సభ్యులు పేర్కొన్నారు. ఈ కొత్త కేంద్రాలు భద్రత, పారదర్శకత, కారుణ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, సహాయక సంతానోత్పత్తి చికిత్సలలో అత్యుత్తమ-తరగతి ఫలితాలను సాధించడంలో మా కొనసాగుతున్న నిబద్ధతకు పొడిగింపు అన్నారు.

"తిరుపతి, రాజమండ్రిలో మా కొత్త కేంద్రాలను ప్రారంభించడం ద్వారా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్లలో మేము అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐ వి ఎఫ్ చైన్గా ఉన్నందుకు చాలా గర్వపడుతున్నానని ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సి ఈ ఓ వినేష్ గాధియా అన్నారు. ఫెర్టీ 9 వారసత్వం, నిబద్ధత గురించి మరింత మాట్లాడుతూ "ఈ విస్తరణ మరిన్ని కుటుంబాలకు అత్యాధునిక సంతానోత్పత్తి చికిత్సలు, కారుణ్య సంరక్షణను అందించడం మా మిషన్లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఇప్పటి వరకు 12,000 విజయవంతమైన గర్భాలతో, మా బృందం మా శ్రేష్ఠత వారసత్వాన్ని కొనసాగించడానికి, మరింత మంది జంటలు వారి తల్లిదండ్రుల కలలను సాధించడంలో సహాయపడటానికి అంకితం చేయబడిందన్నారు."

# బేగంబజార్‌లోని శాంతి ఫైర్ వర్క్స్ ప్రక్కన ఓ హోటల్ యాజమాన్యం రోడ్డుమీదే స్టీల్ మెట్ల నిర్మాణం

## పట్టించుకోని బల్దియా సర్కిల్-14 టౌన్ ప్లానింగ్-ట్రాఫిక్ పోలీసులు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బేగంబజార్ శాంతి ఫైర్ వర్క్స్ ప్రక్కనగల హోటల్ వెనస్ ఇన్ ప్రాంతం ప్రధాన రోడ్డు మార్గం నిత్యం భారీ వాహనాలతోపాటు ద్విచక్రవాహనాలతో రద్దీగా దర్శనమిచ్చే ప్రధాన రోడ్డు మార్గం. నిత్యం ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుంటాయి. ఈ నేపథ్యంలో హోటల్ యాజమాన్యం ఆకస్మాత్తుగా ఫుట్‌పాత్ రోడ్డుమీదే స్టీల్ మెట్లను నిర్మించి, ప్రధాన రోడ్డును మరింత ఇరుకుగా మార్చివేయడంపట్ల స్థానికులనుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అంతేగాక, ప్రక్కనగల చెట్టునుసైతం కొంతమేరకు నరికివేశారు. అయినా బేగంబజార్ మార్కెట్లలోని పలు ప్రాంతాల్లో ఫుట్‌పాత్ రోడ్లమీదే భవన యాజమాన్యాలు స్టీల్ మెట్లను నిర్మించుకుని,రోడ్లను మరింత ఇరుకుగా మార్చివేస్తున్నారని గోషామహల్ నియోజకవర్గం డెవలప్‌మెంట్ ఫోరం కన్వీనర్ బద్దం సతీష్‌గౌడ్ తీవ్రంగా విమర్శిస్తున్నారు. రోడ్లమీదే స్టీల్ మెట్లను నిర్మించడంపట్ల స్థానిక ప్రజలనుంచి,వాహనాదారులనుంచి,పాదచారులనుంచి విమర్శలు వినవస్తున్నాయి. ఈ విషయంలో బల్దియా గోషామహల్ సర్కిల్-14 టౌన్ ప్లానింగ్ విభాగం అధికార,సిబ్బందిమాత్రం తమకేమిపట్టనట్లుగా వ్యవహారిస్తున్నారని బద్దం సతీష్‌గౌడ్ ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది సర్కిల్ పరిధిలో ఏవరైనా రెండంతస్థులకుపైగా భవన నిర్మాణాలను చేపడితే, వెంటనే ఆ భవన యాజమానికి అన్ని అనుమతులు తీసుకుని నిర్మాణం పనులు చేపట్టాలంటూ హెచ్చరిస్తుంటారు. అదే ఈ సర్కిల్‌లో దర్జాగా ఫుట్‌పాత్ రోడ్లమీదే స్టీల్ మెట్లను నిర్మిస్తేమాత్రం తమకేమిపట్టనట్లుగా, చూసి,చూడనట్లుగా వ్యవహారిస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. ఈ విషయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు,ట్రాఫిక్ పోలీసులు ఏవిధంగా స్పందిస్తారనేది వేచిచూడాలి.

## బేగంబజార్ మార్కెట్లలో రోడ్డుమీదే నిర్మించిన స్టీల్ మెట్లను తొలగించాలి-కన్వీనర్ బద్దం సతీష్‌గౌడ్



బేగంబజార్‌లోని పలు మార్కెట్లలో దుకాణాదారులు, భవన యాజమానులు దర్జాగా ఫుట్‌పాత్ రోడ్లమీదే స్టీల్ మెట్లను నిర్మించుకోవడం ఆ రోడ్లు మరింత ఇరుకుగా మారుతున్నాయని,రాకపోకలకుకూడ తీవ్ర ఇబ్బందులు నెలకుంటున్నాయని,గోషామహల్ నియోజకవర్గం డెవలప్‌మెంట్ ఫోరం కన్వీనర్ బద్దం సతీష్‌గౌడ్ ఆవేదనను వ్యక్తం చేశారు. తాను పలుమార్లు బల్దియా సర్కిల్-14 టౌన్ ప్లానింగ్ అధికార,సిబ్బంది దృష్టిని అక్రమ నిర్మాణల గురించి, రోడ్లమీదే దర్జాగా స్టీల్ మెట్లను నిర్మిస్తున్న వారిమీద చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన తమకేమిపట్టనట్లుగా వ్యవహారిస్తున్నారని ఆయన "మేజర్‌న్యూస్"కు తెలిపారు. టౌన్ ప్లానింగ్ అధికార,సిబ్బంది నిర్లక్ష్యం,అశ్రద్ధవల్లనే, సర్కిల్‌లోని పలు ప్రాంతాల్లో అక్రమ భవన నిర్మాణాలు,రోడ్డీమీదనున్న చెట్లనుసైతం నరికివేసి,స్టీల్ మెట్లను నిర్మించి,రోడ్లను ఇరుకుగామార్చివేసి,ట్రాఫిక్ సమస్యలను సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో ట్రాఫిక్ పోలీసులుకూడ తగిన చొరవ తీసుకోవల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన చెప్పారు.

## న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించే సింహవాహినీ శ్రీమహంకాళి అమ్మవారి బోనాలకు ఏర్పాట్లు చేపట్టాలంటూ మంత్రికి వినతి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃచారిత్రాత్మకమైన లాల్ దర్వాజాలోని సింహవాహినీ శ్రీమహంకాళి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేపట్టాలంటూ ఆలయ కమిటీ ప్రతినిధి బృందం గురువారం బంజారహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి,జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌నుకల్సి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆలయ కమిటీ ఛైర్మన్ సి. రాజేందర్ యాదవ్,కన్వీనర్ జి. అరవింద్‌కుమార్‌గౌడ్,మాజీ ఛైర్మన్లు కె. వేంకటేష్,బంగ్లా రాజు యాదవ్, సి.వేంకటేష్,సి.రాజ్‌కుమార్ యాదవ్, జె. లక్ష్మినారాయణ గౌడ్ కమిటీ ప్రతినిధులు ఏ. వినోద్‌కుమార్,బి.విఠల్,రవి తదితరులుకల్సి కల్సి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత డిల్లీలోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేవిధంగా ప్రతి ఏటా ఆషాడ మాసంలో ఆనవాయితీగా బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం వచ్చే నెల జూలై,8,9,10 తేదిల్లో ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మూడు రోజులపాటు పదవ వార్షికోత్సవ బోనాల ఉత్సవాలను కనివిని ఏరుగనిరీతిలో నిర్వహిస్తున్నామని వారు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతి సంవత్సరం మాదిరిగా ఢిల్లీలో జరిగే బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీవారు రాష్ట్ర మంత్రికి విన్నవించారు.

## సకలాభీష్ట ప్రదాయిని శక్తి స్వరూపిణి : ఎమ్మెల్సీ వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సకలాభీష్ట ప్రదాయిని శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని కొలవడం వల్ల అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. గురువారం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ సీసలబస్తి లోని శ్రీ జైదుర్గ నవదుర్గ ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యేలు వివేకానంద, అరికెపూడి గాంధీలు ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో చండీ హెూమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శక్తి స్వరూపిణి అయిన జై దుర్గ నవదుర్గ అమ్మవారిని కొలవడం ద్వారా అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఛైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, కొలుకుల జైహింద్, పాపయ్య గౌడ్, విట్టల్ ముదిరాజ్, మెట్ల శీను, దాసు, అజ్రత్ అలీ, సాయిలు యాదవ్, విటల్, మహంకాళి, వెంకటేష్, బ్రహ్మాచారి, భోగ రాజేష్, ఆంజనేయులు యాదవ్, రాయి రాజేష్, నరసింహారెడ్డి, నర్సింగ్ గౌడ్, లక్ష్మణ్, గణేష్, విగ్నేష్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా : ఎంపీపీ దాసరి ఎల్లుబాయి



కొంపల్లి మేజర్ న్యూస్ : శామీర్ పేట్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎంపీపీ దాసరి ఎల్లుబాయి అన్నారు. గురువారం శామీర్ పేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్పీఆర్ కళాశాల వద్ద ఉన్న కాలనీ లో భూగర్భ డ్రైనేజీ తో పాటు పలు అభివృద్ధి పనులకు రూ.8.30 లక్షలతో అధికారులతో కలిసి పనులని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎన్నికల కోడ్ కారణంగా అభివృద్ధి పనులు ఆగిపోయాయని అన్నారు. కోడ్ ముగియడంతో వెంటనే అభివృద్ధి పనుల్ని నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికల్ని రూపొందించినట్లు తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మొదటగా భూగర్భ డ్రైనేజీ పనులను రోజుల వ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. స్థానికంగా చేపట్టే ప్రతి అభివృద్ధి పనులలోను తూచా తప్పకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాయిబాబా, మం డల కో ఆప్షన్ సభ్యులు మజిబుధీన్, స్పెషల్ ఆఫీసర్ విజయ లక్ష్మి, సొసైటీ వైస్ ఛైర్మన్ ఐలయ్య, డైరెక్టర్ భూమిరెడ్డి, దాసరి బాబు, పంచాయతి కార్యదర్శి మౌనిక, మాజీ వార్డ్ మెంబర్ లు, అంగన్ వాడి టీచర్లు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితులకు పదేళ్ల కఠిన కారాగార శిక్ష






హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అకారణంగా వ్యక్తిపై దాడి చేయడమే కాకుండా మరణానికి కారణమైన విటల్వాడి వాసులకు పదేండ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 11 వేల జరిమానా మెట్రోపాలిటన్ సెషన్ కోర్టు విధించింది. కేసు వివరాల్లోకి వెళ్తే.... 23 ఏప్రిల్ 2018లో నారాయణగూడ లోని విటల్వాడీలో బీదర్ వాసి శివాజీ కిరాయికి ఉంటున్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా తమ్ముడు సంజు బీదర్ నుంచి అన్న వద్దకు వచ్చాడు. ఆ సందర్భంగా మిత్రులతో కలిసి అన్నదమ్ములు ఇంటి పైన మద్యం సేవిస్తున్నారు. ఈ సమయంలో ఇంటి యజమాని కుమారుడు బస్వంత్ కుమార్ అతని స్నేహితుడు నాగేందర్ తో వచ్చి వారిని అకారణంగా విచక్షణారహితంగా కొట్టారు. దీంతో తీవ్రమైన గాయాలతో సంజు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించాడు. అప్పటి ఇన్స్పెక్టర్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్ కేసు నమోదు చేసి నిందితులైన బస్వంత్ కుమార్ ,నాగేందర్ ను అరెస్టు చేసి కోర్టులో చార్జి సీటు దాఖలు చేశారు. కోర్టులో ఈ కేసు సంబంధించిన ట్రయల్స్ పూర్తి అనంతరం నేడు నిందితులిద్దరికీ 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 11 వేల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రామిరెడ్డి, శైలజలు నిందితులకు శిక్ష పడే విధంగా కోర్టులో వాదనలు వినిపించారు. ఈ కేసులో దర్యాప్తును సమర్ధవంతంగా నిర్వహించిన నాటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ పి రమేష్ కుమార్, అనంతరం ట్రైల్స్ నడిపించిన ప్రస్తుత ఇన్స్పెక్టర్ యు చంద్రశేఖర్ ,అడ్మిన్ ఎస్సై జి నరేష్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ జి రాజగోపాల్ ,సమన్స్ కానిస్టేబుల్ ఈ శ్రీనివాసులను ఉన్నతాధికారులు ఈ సందర్భంగా అభినందించారు.

# ఫ్యూచర్-ఫార్వర్డ్ ఇంజినీరింగ్‌పై దృష్టి సారించే మానవ సంబంధాల సమావేశం



హైదరాబాద్, జూన్ 13, 2024 ఫ్యూచర్-ఫార్వర్డ్ ఇంజినీరింగ్‌పై దృష్టి సారించే మానవ సంబంధాల సమావేశం - ఫార్వర్డ్ ఇంజనీరింగ్ హెచ్ఆర్ కాన్క్లేవ్ శనివారం నగరంలోని చిల్కూరు రోడ్డులోని అప్పా జంక్షన్ సమీపంలోని VJIT (విద్యా జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)లో జరగనుంది. బీకాన్ 2024 పేరుతో, HR కాంక్లేవ్ %ఔటెౌ HR భాగస్వామ్యంతో జరుగుతుంది. ఇది ఇంజనీరింగ్ మరియు %వీదీూ% విద్యార్థుల మొత్తం కెరీర్ అభివృద్ధిపై దృష్టి పెడుతుంది. విద్యార్థులు నేరుగా పరిశ్రమ నిపుణులతో ముఖాముఖీ క్రిచించు కోవడానికి ఇది ఒక అరుదైన అవకాశం ఇది. VJIT 25వ సంవత్సర వేడుకల్లో భాగంగా ఈ కాన్క్లేవ్ నిర్వహిం చబడు తుంది. కళాశాల ప్రకారం, కాన్క్లేవ్ యొక్క లక్ష్యాలు, పరిశ్రమ నిపుణుల నుండి విద్యార్థులు జ్ఞానాన్ని సముపార్జించుకోవడం మరియు ఇంటర్న్‌షిప్‌లు, మెంటర్‌షిప్, ఉద్యోగ నియామకాలకు దారితీసే సంబంధాలు పెంపొందించడం మరియు విద్యార్థులను వాస్తవ-ప్రపంచ HR సవాళ్లు మరియు వినూత్న పరిష్కారాల వైపు దృష్టి సారించడం





కాప్రా, మేజర్ న్యూస్.. కాప్రా ఎల్లారెడ్డిగూడా దారిలో డాబాగార్డెన్ కల్వర్టు ను గురువారం కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పరిశీలించారు. కల్వర్టు నిర్మా ణము, ప్రమాదకర విద్యుత్ స్థంబాల తొలగింపు పనులను పూర్తి చేసినందుకు గాను ఎల్లారెడ్డి గూడా , వంపుగూడా , కాప్రా , డాబాగార్డెన్స్ కాలనీల ప్రజలు కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏఈ నరేందర్, లైన్ ఇన్స్పెక్టర్ కిశోర్ రాప్రుభున్ కాప్రా కాంగ్రెస్ నాయ కులు పాల్గొన్నారు.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్‌ను..

# సాంప్రదాయ వైద్య పరిశోధన కోసం సహకార కేంద్రంగా ప్రకటన



హైదరాబాద్, మేజర్ న్యూస్: వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అధికారికంగా సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద సైన్సెస్ లోని హైదరాబాద్ కు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ ను,సాంప్రదాయ వైద్య పరిశోధన కోసం సహకార కేంద్రంగా నియమించింది". "సాంప్రదాయ వైద్యంలో మౌలిక మరియు సాహిత్య పరిశోధన" కోసం సిసి ఈ ఎన్ డి -177 తో కొల్లాబొరేటివ్ సెంటర్ గా (సహకార కేంద్రంగా) ప్రతిష్టాత్మక గుర్తింపును జూన్ 3, 2024 నుండి ప్రారంభమయ్యే నాలుగు సంవత్సరాల కాలానికి గాను మంజూరు చేయడం జరిగింది.

1956లో స్థాపించబడిన ,హైదరాబాద్, ఆయుర్వేదం, యోగా, నేచురోపతి, సిద్ధ, సోవా-రిగ్పా,యునాని,హోమియోపతి, బయోమెడిసిన్ భారతదేశంలోని.. ఇతర సంబంధిత ఆరోగ్య సంరక్షణ విభాగాలలో వైద్య-చారిత్రక పరిశోధనలను డాక్యుమెంట్ చేయడానికి ప్రదర్శించడానికి అంకితం చేయబడిన ఒక ప్రత్యేక మైన సంస్థగా గుర్తింపు పొందింది. సిసిఆర్ ఎ ఎస్ డైరెక్టర్ జనరల్, ఎన్ఐఐఎమ్ఎచ్ డబ్ల్యూఎచ ఓ - సీసీ హెడ్ అయిన ప్రొఫెసర్ వైద్య రబీనారాయణ ఆచార్య యొక్క నాయకత్వంలో నిరంతర కృషి ద్వారా ఈ అద్భుతమైన మైలు రాయిని సాధించారు. ఆ సంస్థ యొక్క పూర్వ అధికారుల ముందుచూపు, ప్రస్థుత ఆధికారుల సిబ్బంది యొక్క సమిష్టి కృషి తో ఆయుర్వేద మరియు ఆయుష్ విభాలలో సంస్థ సాధించిన పురోగతిని కొలబద్దగా నేడు సంస్థ కు ఈ గుర్తింపు వచ్చింది. డబ్ల్యుఎచ్ఓ ద్వారా ఈ హోదా రావడం ఒక ముఖ్యమైన మైలురాయి గాను ,ఇది సాంప్రదాయ ఔషధ్ చారిత్రక పరిశోధన రంగంలో సిసిఆర్ఎఎస్ యొక్క అవిశ్రాంత ప్రయత్నాలను ప్రతిబింబిస్తుందని .ప్రొ.ఆచార్య పేర్కొన్నారు. భారతదేశంలో, ఆయుర్వేద విభాగంలో, జామ్‌నగర్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ టీచింగ్ అండ్ రీసెర్చ్ న్యూ ఢిల్లీలోని మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా తరువాత,సాంప్రదాయ వైద్యం యొక్క విభాగమ్ లో మూడవ సారి డబ్ల్యూఎచ్ ఓ సహకార కేంద్రంగా చేరింది. "సాంప్రదాయ వైద్యంలో ప్రాథమిక సాహిత్య పరిశోధన "కోసం మొదటి సహకార కేంద్రంగా, ఆయుర్వేదం, యునాని, సిద్ధ సోవా-రిగ్పా కోసం దేశీయ వైద్యపరిభాషలను ప్రామాణీకరించడంలో ఐసిడి పదకొండవ ఎడిషన్ కోసం సాంప్రదాయ వైద్య మాడ్యూల్-%××% ని నవీకరించడంలో డబ్ల్యూ ఎచ్‌ఓ కి సహాయం చేస్తుంది. వ్యాధుల అంతర్జాతీయ వర్గీకరణ అదనంగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సహకార కేంద్రం సాంప్రదాయ వైద్యం కోసం పరిశోధన పద్ధతులను అభివృద్ధి చేయడం లో సభ్య దేశాలకు మద్దతు ఇస్తుంది. ఈ కార్యక్రమానికి సీసీఆర్ఎఎస్ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్. వైద్య రబీనారాయణ ఆచార్య నాయకత్వం వహిస్తారు, డాక్టర్ గోలి పెంచల ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్చార్జి, యూనిట్ హెడ్, తోపాటు డా. సాకేత్ రామ్ రీసెర్చ్ ఆఫీసర్ (ఆయుర్వేదం), డాక్టర్ సంతోష్ మానే, రీసెర్చ్ ఆఫీసర్ (ఆయుర్వేద),సీసీఆర్ఎఎస్ ప్రధాన కార్యాలయం యొక్క సాహిత్య ప్రాథమిక పరిశోధన బృందం సమన్వయం వహిస్తారు. ఈ హోదా సంస్థకు రావడంలో మార్గదర్శనం చేసిన భారత ప్రభుత్వ ఆయుష్ కార్యదర్శి వైద్య రాజేష్ కోటేచా కి డబ్ల్యూఎచ్ఓ -ఎస్ఈఎఆర్ఓ న్యూ ఢిల్లీ యొక్క సాంకేతిక అధికారి డాక్టర్ పవన్ గోదాత్వార్ డాక్టర్ ప్రదీప్ కుమార్ దువా, టెక్నికల్ ఆఫీసర్, టీ ఎమ్ యూనిట్, డబ్ల్యూఎచ్ఓ ప్రధాన కార్యాలయం కు సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్చార్జి డాక్టర్ గోలి పెంచల ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

# మానవాళి వ్యక్తిగత గోప్యతను బద్దలు కొడుతున్న అమెరికా నిఘా సంస్థలు

హైదరాబాద్ మేజర్ న్యూస్ : అమెరికా నిఘా సంస్థలు డైరెక్టెడ్ వెపన్స్ తో తమ వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించడం పై అభ్యంతరం తెలపాలనుకున్న ఈ బృందాన్ని అమెరికన్ కాన్సులేట్ వైపు వెళ్లకుండానే వారు బస చేసిన హోటల్ దగ్గర వివరాలు తెలుసుకుంటున్నాం అని చెప్తూ కూడా టార్గెటెడ్ ఇండివిడ్యువల్స్ ఆఫ్ ఇండియా కన్వీనర్ రావి తరుణ్ సహా మరో ముగ్గురిని గచ్చిబౌలి పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసారు ఈ సందర్భంగా ఇండివిడ్యువల్స్ ఆఫ్ ఇండియా కన్వీనర్ రావి తరుణ్ మాట్లాడుతూ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్స్, న్యూరోవెపన్స్ ఎలక్ట్రానిక్ అస్సాల్ట్స్ , ఎఐ విక్టిమ్స్ ఈ పదాలు భారతీయులకు మరీ ముఖ్యం తెలుగువారికి కొత్త కావచ్చు కానీ అనేక మంది భారతీయులు వీటి బారిన పడి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఉద్యోగాల కోసం అమెరికా వెళ్లిన భారతీయ సంతతికి చెందిన చాలా మంది ఈ న్యూరో వెపన్స్ ద్వారా అమెరికా నిఘా విభాగాలు వేధింపులకు గురవుతున్నారు. కేవలం భారతీయ సంతతి మాత్రమే కాదు అమెరికాలో ఉంటున్న ప్రతి విదేశీ సమూహంలోనూ ఈ తరహా వేధింపులకు గురవుతున్న బాధితులు ఉన్నారు. న్యూరో వెపన్స్ ద్వారా అమెరికాలో ఉంటున్న వివిధ సమూహాలు ఏం ఆలోచిస్తున్నాయో తెల్సుకునే ప్రయత్నం మొదలైంది. అలా ఆలోచనల మీద నిఘాగా మొదలైన ఈ ప్రయోగాలు %ొ% మొదట ఒన్ వేలో కొనసాగాయి. అంటే ఎవరెవరు ఏం ఆలోచిస్తున్నారో తెల్సుకోవడం %ొ% దాన్ని ఇప్పుడు టూవేలోకి మార్చడానికి ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయి. అంటే ఎవరు ఏం ఆలోచించాలో కూడా వారే నిర్ణయించి నేరుగా మెదళ్లలోకి ప్రవేశపెట్టడం. ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మన రుచులేమిటి అభిరుచులేమిటి అనేవి తెల్సుకుని వాటిని సర్చ్ చేయడం మనం గూగుల్ సెర్చ్ ఇంజన్ ద్వారా అనుభవం చెందాం. గూగుల్ లోనో లేక ఇతర యాప్ ల ద్వారానో మీరు ఏ వస్తువును ఎక్కువగా ఆర్డర్ చేస్తున్నారో తెల్సుకుని మీరు బ్రౌజర్ ఓపెన్ చేస్తే అవే మీకు ప్రధానంగా కనిపించేలా చేయడం జరుగుతోంది. ఈ దశ దాటి మనం ఏం కోరుకోవాలో కూడా వాళ్లే నిర్ణయించే విధంగా బ్రెయిన్ కంట్రోల్ టెక్నాలజీని రూపొందించే పనిలో అమెరికా పరిశోధనాలయాలు నిమగ్నమై ఉన్నాయి. నిజానికి ఇది తొలిదశలో నిఘా విభాగాల కార్యక్రమంగా ప్రారంభమైనా క్రమంగా అమెరికన్ ప్రభుత్వాన్ని శాసిస్తున్న కార్పొరేట్ శక్తుల అవసరంగా మారింది. ఉదాహరణకు ఇడ్లీ తినాలకున్న వాడికి ఏ రకం ఇడ్లీఎక్కడ దొరుకుతుందో తెలియచేయడం ఇప్పుడు జరుగుతోంది. అసలు ఇడ్లీ మీకు ఇష్టం లేదు. మీకు పిజ్జా ఇష్టం అని మీతో అనిపించి అదే కొనిపించేలా చేయడం ఈ కొత్త ప్రయోగాల పరమార్థం. దీని వల్ల ప్రజలకు ఉండే ఫ్రీవిల్ అనే హక్కు శాశ్వతంగా హరించుకుపోతుంది. వ్యక్తిగత కోరికలు ఉండవు. మార్కెట్ లో ఏది లభ్యమవుతుందో దాన్నే జనం ఇష్టపడేలా ప్రపంచ మానవాళి మెదళ్లను కంట్రోల్ చేయాలనే తపన ఈ కార్పోరేట్ దిగ్గజాల మెదళ్లల్లో మొలిచింది. అ కోరికను సాకారం చేసుకోడానికి ఇప్పటికే వారి కంట్రోల్ లోకి వచ్చిన వివిధ సమూహాలకు చెందిన వ్యక్తులపై ప్రయోగాలు చేయడం ప్రారంభించారు. ఇలా వీరి ఇచ్చకు వ్యతిరేకంగా ప్రోగ్రామింగ్ చేయడానికి పూనుకోవడం వీరికి ఇబ్బందికరంగా తయారైంది. దీన్ని వేధింపుగానే వారు భావిస్తున్నారు. వీరందరూ టార్గెటెడ్ ఇన్డివిడ్యువల్స్ గా వ్యవహరింపబడుతున్నారు. భారతదేశానికి చెందిన కొందరు టార్గెటెడ్ ఇన్డివిడ్యువల్స్ అమెరిఆ రాయబార కార్యాలయం ఎదుట తమ నిరసన తెలియచేసే ప్రయత్నం చేసి ఈరోజు అరెస్ట్ అయ్యారు.శాంతియుతంగా అమెరికా రాయబార కార్యాలయం లో మెమోరాండం సమర్పించి మీడియా ముందు తమ పరిస్థితిని వివరించడం ద్వారా ప్రజలను జాగరుకుల్ని చేయాలనుకున్న వారిని వారు బస చేసిన హోటల్ దగ్గరికి వచ్చి వివరాలు తెలుసుకుంటున్నట్టు మాట్లాడుతూ హఠాత్తుగా పోలీసులు అరెస్ట్ చేసి గచ్చిబౌలి పిఎస్ కు తరలించారు. అని అన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానం భావి భారత నిర్మాతలైన విద్యార్థులకు పరిచయం చేయాలి

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రపంచానికి నిత్యం పరిచయమవుతున్న సరికొత్త ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం భావి భారత నిర్మాతలైన విద్యార్థులకి పరిచయం చేయాలనే లక్ష్యంతో రూపొందించిన ఫ్యుచరిస్టిక్ ల్యాబ్ అన్ వీల్స్ అనే బస్‌ని రూపొందించినట్టు ఏడోద్వజ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపక సీఈవో మధులాష్‌బాబు తెలిపారు. ఫ్లో బస్‌లో, రోబోటిక్స్, ఏఆర్/వీఆర్, డ్రోన్ టెక్నాలజీ , 3డీ ప్రింటింగ్, 3డీ హోలోగ్రామ్‌లు, మొబైల్ ప్లానిటోరియం వంటి అధునాతన సాంకేతిక వ్యవస్థని ఏర్పాటుచేశామని, విద్యార్థులు నేరుగా చూసి, టెక్నాలజీపై స్ఫూర్తి పొందవచ్చని పేర్కొన్నారు.

అత్యాధునిక సాంకేతికత, సెన్సార్‌లతో అనుసంధానించబడిన ఈ బస్ సౌర విద్యుత్‌పై పనిచేస్తుందన్నారు. ఏఐ యుగంలో నవీన ఆవిష్కరణలన్నీ ఒకేచోట చూసి, ప్రాక్టికల్‌గా అవగాహన, స్ఫూర్తి పొందే మొబైల్ సాంకేతిక ప్రయోగశాల సేవలని సభ్యత్వ పద్ధతిలో పాఠశాలలకి అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా వీక్షించే అవకాశాన్ని ఎడోడ్‌వాజ ఫౌండేషన్ ద్వారా కల్పిస్తామని చెప్పారు.

ఫ్లో బస్‌ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని

చక్రాలపై సాంకేతిక ప్రయోగశాలని, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి జూన్ 10 సోమవారం రవీంద్రభారతిలో టీజీఎస్ఆర్టీసీ ఛైర్మన్ సజ్జనార్ , ఐఏఎస్ అధికారి దేవసేన , విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం , నాంది వెంచర్స్ కో ఫౌండర్ వికాస్ కాట్రగడ్డ తదితర ప్రముఖుల సమక్షంలో



ప్రారంభించారని పేర్కొన్నారు. భారతదేశ విద్యారంగ ముఖచిత్రం మార్చడానికి, ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారనీ తెలిపారు. అద్భుత ఆవిష్కరణ చేసిన సీఈవో మధులాష్‌బాబుని సీఎం ప్రత్యేకంగా అభినందించారనీ. అమెరికాలోని జార్జ్ మేసన్ యూనివర్సిటీ నుంచి లక్ష డాలర్ల గ్రాంట్, స్టార్టప్ ఇండియా సీడ్ ఫండింగ్ స్కీమ్ ద్వారా (ఎస్-ఎస్ఐఐఈ) 25 లక్షల రూపాయల పెట్టుబడి రావడంపట్ల ముఖ్యమంత్రి అభినందిస్తూ విద్యార్థులని ఆచరణాత్మక నైపుణ్యాలతో సన్నద్ధం చేయడంలో ఫ్లో బస్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. విద్యార్థుల అభ్యాసన అనుభవ సామర్థ్యాలని పెంచే ఈ విలక్షణ మొబైల్ బస్ సేవలు మరింత ముందుకు తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం గారికి సూచించారు.

# పెట్టుబడి ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లడానికి.. గత ఏడాది పని తీరు అర్థం చేసుకోవడం ముఖ్యం

## - బంధన్ ఏఎంసీ హెడ్ ఈక్విటీస్ మనీష్ గున్వానీ

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : హైదరాబాద్, జూన్ 13, 2024: పెట్టుబడి ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లడానికి గత ఏడాది పని తీరును అర్థం చేసుకోవడం ముఖ్యమని బంధన్ ఏఎంసీ హెడ్ ఈక్విటీస్ మనీష్ గున్వానీ తెలిపారు. ఎఫ్వై25 మొదటి త్రైమాసికం ముగిసే సమయానికి.. పెట్టుబడిదారుల ఆర్థిక దృక్పథం మిశ్రమ దృశ్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. ఎఫ్వై24లో విభిన్న పని తీరును ప్రదర్శిస్తుందన్నారు. 2023-24లో దేశీయ బీ2సీ వ్యాపారాలు, ఎగుమతి ఆధారిత కంపెనీల ఆదాయాలు బలహీనంగా ఉన్నాయన్నారు. పట్టణ వినియోగదారులను లక్ష్యంగా చేసుకున్న బీ2సీ కంపెనీలు మంచి పనితీరు కనబరిచాయన్నారు. కానీ ద్విచక్ర వాహనాల అమ్మకాలు, ఎఫ్ఎంసీజీ, సిమెంట్ అస్థిరంగా ఉందన్నారు. దేశీయ బీ2బీ కంపెనీల ఆదాయాలు చాలా బలంగా ఉన్నాయని తెలిపారు. ఫార్మాస్యూటికల్స్ కొంచెం దిగువన ఉన్న రంగాలు కూడా బాగానే ఉన్నాయన్నారు. 2010-2020 పెట్టుబడి కొరత, బీ2బీ కంపెనీలు మంచి పనితీరును కొనసాగించడంతో స్థూలంగా ఈ ట్రెండ్‌లు ఎఫ్వై25లో కొనసాగుతాయని తెలిపారు. వినియోగం పుంజుకోవచ్చు కానీ క్యాపెక్స్, మౌలిక సదుపాయాల వృద్ధికి సరిపోదని తెలిపారు.

కాపెక్స్, వినియోగ చక్రాన్ని అనుసరించి.. 2000-2010 కాపెక్స్, 2010-2020 వినియోగం, ఆపై మళ్లీ 2020 నుంచి 2030 వరకు కాపెక్స్ జరుగుతుందన్నారు. ఈ కాపెక్స్ దశ ముగింపులో మళ్లీ బస్ట్‌ను ఆశించవచ్చున్నారు. విద్యుత్ వంటి రంగాలలో కొరత ఉందన్నారు. కాపెక్స్‌లో (విద్యుత్ రంగంలో) పెద్దగా పికప్ లేకపోతే, బ్లాక్‌అవుట్‌లకు వెళ్లవచ్చున్నారు. పవర్, రోడ్లు, మెట్రోలు, ఆటో రంగాలలో డిమాండ్-సప్లయ్ అంతరాలు ఉన్నాయన్నారు. 2023-24లో కంపెనీలు ఇన్‌పుట్ ఖర్చులు తగ్గడం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందాయన్నారు. విశ్లేషకుల ప్రకారం.. ఆ ప్రయోజనాలు గరిష్ట స్థాయికి చేరి ఉండవచ్చున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఫ్లాట్ మార్జిన్‌లు అందుబాటులో ఉండవన్నారు. ముడి చమురుపై, చాలా వస్తువులకు కీలకమైన డ్రైవర్, ధరలు బ్యారెల్‌కు %వి%75 నుంచి %వి%85 బిబిఎల్ మధ్య మారుతాయని తెలిపారు. ముడి ధరలలో స్థిరత్వం కారణంగా దీర్ఘకాలంలో ధర తగ్గే అవకాశం లేదన్నారు. %వి%50 వరకు తగ్గిందన్నారు. ఇన్‌పుట్ కాస్ట్ బెనిఫిట్‌లు చాలా వరకు కంపెనీల మార్జిన్‌లలో కారకం కావడంతో, కొన్ని మినహాయింపులు ఉన్నప్పటికీ, ఫ్లాట్‌గా వృద్ధి చెందుతుందని అంచనా అన్నారు. ఎగుమతి కంపెనీల మార్జిన్‌లపై విదేశీ కరెన్సీ డైనమిక్స్‌ను పరిశీలిస్తే.. రూపాయి దాదాపు ఒకటిన్నర సంవత్సరాలుగా ఫ్లాట్‌గా ఉందన్నారు. క్షీణించడానికి స్పష్టమైన కారణం లేకుంటే అది మరో సంవత్సరం పాటు ఫ్లాట్‌గా ఉండవచ్చున్నారు. డాలర్ విలువ కూడా పెరిగే అవకాశం లేదన్నారు. ఎగుమతుల డాలర్-లింక్డ్ రియలైజేషన్‌లు ఫ్లాట్‌గా ఉండటం, దేశీయ వేతనాలు, ఇతర స్థిర వ్యయాలు 7-10 శాతం పెరగడం, ఐటి సేవలు, టెక్స్‌టైల్స్ వంటి రంగాలను ప్రభావితం చేసే మార్జిన్‌లపై ఒత్తిడిని కలిగిస్తుందని తెలిపారు. 2023-34లో సిమెంట్ వంటి రంగాలు డిమాండ్ ఒత్తిళ్లకు గురయ్యాయని తెలిపారు. దీని వల్ల అవి వాల్యూమ్ ఆఫ్‌టేక్ కోసం తక్కువ ధరలను ఉపయోగించాయని తెలిపారు. ఇది మార్జిన్‌లను దెబ్బతీసిందన్నారు. గత రెండు సంవత్సరాలలో, ప్రభుత్వ వ్యయం నామమాత్రపు జీడీపీ కంటే తక్కువగా ఉందన్నారు. ఇది సామూహిక వినియోగం మందగించడానికి దోహదపడిందని తెలిపారు. 2023-24లో ఎఫ్ఎమ్‌సిజి, సిమెంట్ విలువలలో పెరుగుదల దిగువకు పడిపోయిందన్నారు. దాని కోసం పదునైన తిరోగమన సంకేతాలు కనిపించడం లేదన్నారు. ఈ సమయంలో వినియోగం సాధారణంగా బలహీనంగా ఉందన్నారు. ఇది పునరుద్ధరణకు గురవుతుందా లేదా అనేది రుతుపవనాలు, బడ్జెట్ కొత్త ప్రభుత్వ విధానాలపై ఆధారపడి ఉంటుందన్నారు.

# దోమల నివారణకు చర్యలు చేపట్టండి

## బల్దియా సిబ్బందిని ఆదేశించిన కార్పొరేటర్ దేదీప్య విజయ్





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఈ వర్షాకాలంలో దోమల నివారణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత జీహెచ్ఎంసీ ఎంటమాలజీ సిబ్బందిని స్థానిక కార్పొరేటర్ దేదీప్య విజయ్ ఆదేశించారు. దోమల నివారణ చర్యల్లో భాగంగా డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్ దేదీప్య స్థానిక ప్రజలకు ఈ విషయమై అవగాహన కల్పించారు. ముందుగా ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. అనంతరం పలు ఇండ్లలోని నీటి సంపుల్లో దోమలు నిల్వ ఉండకుండా దోమల నివారణ ద్రావణాన్ని వేయించారు. అదేవిధంగా అన్ని కాలనీలు, బస్తీలు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని సిబ్బందికి ఆమె సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం అధికారులు, సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నాయకులు విజయ్ ముదిరాజ్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# గోల్కొండ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ గురువారం గోల్కొండలోని ప్రభుత్వ గోల్కొండ ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను ఆసుపత్రి సూపరింటెండెంట్,ఆర్.ఎం.ఓ.లు,డ్యూటీ డాక్టర్లతోకల్సి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, ఆసుపత్రికి కావల్సిన మౌళిక వసతుల గురించి పూర్తి వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ వారినుద్దేశించి మాట్లాడుతూ ఇక్కడి ఆసుపత్రిలో నెలకున్న సమస్యలను వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరికి,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# చెక్క కుర్చీతో బాది చంపిన వ్యక్తి అరెస్ట్...



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నిద్రమత్తులో ఉన్న వ్యక్తి సిగరెట్ లేదన్నందుకు చెక్క కుర్చీతో బాది చంపి తప్పించుకు తిరుగుతున్న నిందితున్ని గురువారం నారాయణగూడ పోలీసులు అరెస్టు చేశారు... వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఘటన 12 జూన్.2024న జరిగింది. నారాయణగూడ ఫ్లైఓవర్ కింద ఫుట్పాత్ పై సత్యనారాయణ అనే వ్యక్తి పడుకొని ఉన్నాడు. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తి సిగరెట్ కావాలంటూ నిద్రలేపాడు. మత్తులో ఉన్న సత్యనారాయణ సిగరెట్ లేదని వదిలివ్వగా నిందితుడు పక్కనే ఉన్న చెక్క కుర్చీ తో ముఖం తల పైన బాదాడు. దీంతో తీవ్ర గాయాలైన సత్యనారాయణ తోటి వాళ్లు గాంధీ ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందించారు. ఈ సమయంలో తను పోలీసులకు ఇచ్చిన మరణ వాంగ్మూలం మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో నిందితుడు గురువారం పోలీసులకు పట్టు పడగా జరిగిన ఘటన పైన లోతుగా విచారించారు. నిందితుడు చిట్టి భూపాల్ (23) గత రెండు నెలల క్రితం తనకు నిత్యం సిగరెట్లు ఇస్తున్న సత్యనారాయణ ఇటీవల ఇవ్వకపోవడంతో తనపై కక్ష పెంచుకున్నారని అన్నారు. ఎలాగైనా సత్యనారాయణ మట్టు పెట్టాలని పథకం ప్రకారం ఒకరోజు అర్ధరాత్రి వెళ్లి సిగరెట్ అడిగానని , ఇవ్వకపోవడంతో సత్యనారాయణ ను అక్కడికక్కడే చెక్క కుర్చీ తో బాధని ఒప్పుకున్నాడు. నేరం రుజువు కావడంతో నిందితుడిని ఎస్సై జి నరేష్ ,ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు అరెస్టు చేశారు. తక్కువ కాలంలో కేసును ఛేదించిన స్టేషన్ అధికారులను ఉన్నతాధికారులు ప్రశంసించారు.

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన మాజీ మేయర్ దంపతులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కేంద్రంలో మూడవసారి కొలువుదీరిన నరేంద్రమోడీ మంత్రివర్గంలో బొగ్గు గనుల శాఖ మంత్రిగా గురువారం ఢిల్లీలోని తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన జి. కిషన్ రెడ్డిని మాజీ మేయర్ దంపతులు బండ కార్తీక చంద్రారెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కిషన్‌రెడ్డి ని ఘనంగా సన్మానించి, శ్రీ తిరుమల వేంకటేశ్వర ప్రతిమను బహుకరించి శుభాకాంక్షలుత తెలియజేశారు. కిషన్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం నిధులచే అభివృద్ధి కార్యక్రమాలు మరింతగా చేసుకునేందుకు అవకాశం లభించడంపై బండ కార్తిక రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోడీకి, మంత్రివర్గానికి శుభాకాంఓలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి, సికింద్రాబాద్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి వి.హెచ్.పి.ఎస్. జాతీయ నాయకులు కొల్లి నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు కుత్బుల్లాపూర్ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ :ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరాయంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందని కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులను ఆదేశించి, పెండింగ్ లో ఉన్న పనులను పూర్తిచేసి త్వరలోనే నూత పనులను చేపడతామన్నారు.



కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి వెంకటగిరి వెంకటగిరి వర్తకులు శుభాకాంక్షలు జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్ కేంద్ర మంత్రులుగా ఢిల్లీ లో గురువారం బాధ్యతలు చేపట్టిన జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రజలనుంచి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వస్తున్నాయి. ఈ సందర్భంగా యూసఫ్ గైడా డివిజన్ వెంకటగిరికి చెందిన పలువురు వ్యాపారస్తులు శ్రీ వెంకటేశ్వర ఆయిల్ ట్రేడర్స్, శ్రీ ఉమ సంగమేశ్వర కిరాణా స్టోర్, శ్రీ వెంకటేశ్వర ఏజెన్సీలు, శ్రీ సంగమేశ్వర కిరాణా అండ్ జనరల్ స్టోర్ యజమానులు సైతం శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రోడిగిస్ వరల్డ్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ ప్రారంభం



కాప్రా, మేజర్ న్యూస్.. ఏఎస్ రావు నగర్ డివిజన్,బజాజ్ ఎలక్ట్రానిక్స్ వద్ద, ప్రోడిగిస్ వరల్డ్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ ను గురువారం ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు , సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.విద్యార్థి మొదటి దశలు ఈ ప్రీ స్కూల్స్ ఉపయోగపడుతాయి అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాహాగీర్ పాషా , రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,మహేష్ గౌడ్, బేతాళ బాల రాజు ,స్కూల్ యాజమాన్యం రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోనీ తిరుమలనగర్ కాలనీలో తాగునీరు, డ్రైనేజీ ఇతర స్థానిక సమస్యల నిమిత్తం అధికారులతో కలిసి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పర్యటించారు. . అనంతరం కాలనీవాసులు లేవనెత్తిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మున్సిపల్ సిబ్బందికి తో పాటు జలమండలి శాఖకు సమన్వయం చేస్తూ సమస్యల ను పరిష్కరిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, వాటర్ వర్క్స్ మేనేజర్ వేణుగోపాల్, ఎస్ఎఫ్ఏ గోవర్ధన్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పి.మల్లేష్ గౌడ్, సెక్రటరీ అమరేంద్ర బాబు, చంద్రశేఖర్, శ్రీనివాస రావు, దాస్, రాజు, రఫీక్, జైపాల్ నాయుడు, మురళీకృష్ణ, సత్యనారాయణ, నారాయణ, శంకర్ రావు, నాగిని, కృష్ణమోహన్, శశికళ , బీఆర్ఎస్ నాయకులు సాయి కుమార్, కర్నాకర్, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.